ఆర్‌బిఐ/2006-07/117

డిజిబిఏ.సిడిడి.నెం.హెచ్.3253/13.01.299/2006-07

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా / అసోసియేట్ బ్యాంకులు /17 జాతీయ బ్యాంకులు

హెచ్ డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ / ఐసిఐసిఐ బాంక్ లిమిటెడ్/ ఐడిబిఐ లిమిటెడ్/

యుటిఐ బ్యాంకు లిమిటెడ్/ స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌ల

ఛైర్మన్/ మేనేజింగ్ డైరెక్టర్‌లకు

ఆర్యా,

## పెట్టుబడి దారులకు వారు ఎంపిక చేసుకొన్న శాఖలలో రిలీఫ్/సేవింగ్స్ బాండ్లపై అర్ధ సంవత్సరానికి వడ్డీ/చెల్లింపులు

ఏజెన్సీ బ్యాంకులు సాధారణంగా, పెట్టుబడులను స్వీకరించిన కేంద్రాలలోనే, రిలీఫ్/సేవింగ్స్ బాండ్లపై అర్ధ సంవత్సర వడ్డీ/పెట్టుబడులయొక్క నియతకాలిక గడువు ముగిసిన తదుపరి విమోచన విలువ మొదలైన చెల్లింపులను చేపడతాయని మీకు తెలుసు. అయితే, వినియోగదారులకు ఇంకా మెరుగైన సేవలను కల్పించాలన్న ఉద్దేశ్యంతో, స్థానికేతర పెట్టుబడిదారులకు చెల్లించవలసిన, రిలీఫ్/సేవింగ్స్ బాండ్ల చెల్లింపులకు సంబంధించి, వారు పెట్టుబడి పెట్టిన కేంద్రాలలో మాత్రమే కాక, ఇతర శాఖలలోకూడా, అసలు/వడ్డీ మొదలైన చెల్లింపులకు మీ బ్యాంకు వినియోగదారులకు ఉచితంగా డిమాండు డ్రాఫ్టును జారీ చేయడం కానీ, లేదా బ్యాంకు యొక్క అన్ని శాఖలలోనూ సదరు చెల్లింపు మొత్తాలకు సమానమైన విలువతో నగదుగా మార్చుకోవడానికి వీలుగా, చెక్కును జారీచేయడం కానీ చేయాలి. అనుబంధం-1ఎ లో ఈ అంశానికి సంబంధించి, ఈ రకమైన పద్ధతులలో కూడా మీ ఖాతాదారులకు చెల్లింపు చేయడానికి అవసరమైన మార్పులను కూడా అదనంగా చేర్చుకోవలసి ఉంటుంది.

మీ విశ్వాస పాత్రుడు

(బి.బి. సంగ్మా)

జనరల్ మేనేజర్